



# విద్యార్థులకు విజయం పట్ల

# విశ్వాసం కల్పించాలి

- విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి
- పిల్లలకు తల్లిదండ్రులు బైక్ లు ఇవ్వొద్దు...
- విద్యార్థులు సెల్ ఫోన్లు, బైక్ లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి
- ప్రతి సబ్జెక్టులో వందకు వంద వరకు సాధించేలా కృషి చేయాలి
- విద్యార్థులకు సాంప్రదాయాలు,క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ముందు వరుసలో ఉంటుంది
- ఆనందోత్సాహాల నడుమ అల్ఫోర్స్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన
- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



**వర్ధన్నపేట ప్రతినిధి,**
**17మార్చి,తరంగాలు:**

విద్యార్థులకు విజయం పట్ల విశ్వాసం కల్పించాలని,విజయానికి కావలసిన వనరులను కల్పించి వారిని సమాజంలో మందంజలో నిలపవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సిబిఎస్ఇ) వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు అన్ని రకాల చేయూతనిస్తారని,ఆ చేయూతను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకున్నట్లయితే విజయ పరంపరను అనుభవిస్తారని,అత్యుత్తమ స్థానాలలో స్థిరపడేదందుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించడంతోపాటు కావలసిన వనరులను సైతం సమకూర్చి వారికి అందించి అగ్రగామిగా నిలుపుతూ ఉండడం చాలా హర్షదాయకమని చెప్పారు.విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాలు చాలా గొప్ప గొప్పవని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విద్యార్థులు వార్షిక ప్రణాళికలో రూపొందించిన విషయాలను తప్పనిసరిగా నేర్చుకొని విషయాలలో పట్టు సాధించాలని సూచించారు.



## పిల్లలకు తల్లిదండ్రులు బైక్ లు ఇవ్వొద్దు...

తల్లితండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని అని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకుండా వారి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, బైక్ లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి ప్రతి సబ్జెక్టులో వందకు వంద వరకు సాధించేలా కృషి చేయాలన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో వర్ధన్నపేట ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో సీబీఎస్సీ ( సెంట్రల్ సిలబస్)ప్రారంభం కానుందని, ఇది విద్యార్థులకు శుభ పరిణామని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాంప్రదాయాలు, క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ముందు వరుసలో ఉంటుందని అన్నారు.
వార్షిక ప్రణాళిక భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ ప్రతిభ పాటవ పోటీలలో,పరీక్షలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నాటికలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి, మంచి నడవడికతో ముందుకెళ్లాలని అన్నారు.విద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తోంది. బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న స్మార్ట్ ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం సభ్య సమాజాన్ని కలచివేస్తోంది. పిల్లలకు డిజిటల్ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆన్‌లైన్‌లో నేర్చుకుంటారని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లెట్‌లను చేతికిస్తే%ా% భవిష్యత్తులో మానసిక సమస్యల బారినపడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు.ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, చికాకు పెరిగిపోతున్నాయి. చిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొందరు సెల్‌ఫోనలు చూసి చెడుదోవ పడుతున్నారని ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని పెట్టుకుని అందుకు ముందుకెళ్లాలని ఆల్ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్ రెడ్డి సూచించారు.




